

బోధన ఉచితం.. భవిత ఉజ్వలం...

ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు

ప్రజాశక్తి- యాదమరి: పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని కాశిరాల ఉన్నత పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఏపీ.లలిత తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యను ఉచితంగా అందజేస్తుందని, ఎలాంటి ఆర్థికభారం పడకుండా చదువుకునే విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా అనేక వసతులు సౌకర్యాలను కల్పిస్తుందని తెలిపారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా కోట్లాది రూపాయలను వెచ్చించి పాఠశాలోని తరగతి గదులు, కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు నియమించిందని, అనేకమంది విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకుంటున్నారు. స్థానికంగా గ్రామీణ ప్రాంతంలో అందుబాటులో ఉంటున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరికీ లభిస్తున్న సౌకర్యాలు సంక్షేమ పథకాలను పరిశీలిస్తే కాశిరాళ్ల గొల్లపల్లి ఉన్నత పాఠశాల అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుతోందన్నారు.



ఏపీ.లలిత
కాశిరాల ఉన్నత పాఠశాల,
కళాశాల ప్రిన్సిపాల్

కాశిరాల కే.గొల్లపల్లి ఉన్నత పాఠశాలలో 1981 సంవత్సరంలో 25మంది విద్యార్థులతో ప్రారంభమై నేడు ఉన్నత పాఠశాల, కళాశాలగా ఆవిర్భవించింది. ప్రస్తుతం 520మంది విద్యార్థులతో పాఠశాల అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతుంది. పాఠశాల అభివృద్ధి చెందేందుకు ఉపాధ్యాయుల కృషి, వారి అంకితభావం, విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం పథకాలు ఇవన్నీ కలిపి పాఠశాలను విజయపతాకంలో నడిపిస్తున్నది. కాశిరాల ఉన్నత పాఠశాల పచ్చనిచెట్ల నడుమ ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రహరీగోడల చుట్టూ దేశనాయకులు, శాస్త్రవేత్తల చిత్రపటాల పెయింటింగ్స్ వంటివి పాఠశాల విద్యార్థులకు ప్రేరణ కల్పిస్తూ ఉత్సాహం ఇస్తూ చదువులో ముందుకు సాగేందుకు ఎంతో దోహదపడుతుంది. విద్యార్థులపై ఉన్న మక్కువతో ఎవరో వచ్చి చేస్తారని ఎదురు చూడక వెంటనే పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఉపాధ్యాయులందరూ కలసి రూ.60వేలతో నూతన బోరు మోటారు సమకూర్చారు.

పాఠశాల ఉపాధ్యాయుల ఔదార్యం..

బాలికల చదువు మధ్యలో ఆగకూడదని ఉద్దేశంతో కాశిరాల ఉన్నత పాఠశాల ప్లస్ వన్ బాలికలు వారి గ్రామం నుండి పాఠశాలకు వచ్చేందుకు వాహనం ఏర్పాటు చేశారు. వాహనానికి ప్రతి నెల రూ.5500లు పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి ఇస్తున్నారు. పాఠశాలలో ప్రహరీ గోడలకు లక్ష రూపాయలు వ్యయంతో దేశ నాయకులు ఆయిల్ పెయింటింగ్స్ గోడలపై వేయించారు.

ఉచితంగా పుస్తకాలు, బ్యాగులు

విద్యార్థులకు జగనన్న విద్యకానుక ద్వారా పాఠశాలలు చదివే మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పుస్తకాలు, బ్యాగులు, దుస్తులు వారికి కావలసిన అన్ని అందిస్తుంది.

సాంకేతిక విద్య..

కార్పొరేట్ పాఠశాల తరహాలో గ్రామీణ విద్యార్థులకు ఉచితంగా సాంకేతికవిద్య అందించడానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్లను అందజేసింది. డిజిటల్ ఐఎఫ్‌పి పానెల్ టీవీల ద్వారా డిజిటల్ టీచింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. 8వ విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబులను అందిస్తున్నారు.

గ్రంథాలయాల నిర్వహణ

విద్యార్థుల్లో పుస్తక పఠనం అలవాటు పెంచాలని లక్ష్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేకంగా బాలల గ్రంథాలయాలను ఏర్పాటు చేశారు. పాఠశాలకు మంజూరయ్యే నిధుల్లో కొంత మొత్తం ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మరికొంత మొత్తం విద్యార్థుల స్థాయిని బట్టి నైతిక విలువలతో కూడిన పుస్తకాలను కొనుగోలు చేసి విద్యార్థులకు పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంపొందిస్తున్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులకు నిర్వహణ బాధ్యతను అప్పగిస్తూ ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో రాబోయే కాలంలో నిర్వహణ బాధ్యతలు సక్రమంగా చేయడానికి దోహదపడుతుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ

ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. విద్యార్థులు పాఠశాలలోని బాలఆరోగ్య రక్షపథకం అందుబాటులోకి తీసుకొచ్చింది ప్రభుత్వం. విద్యార్థుల్లో తలెత్తే ఆరోగ్య సమస్యలకు వైద్యులు పరిష్కారం చెబుతున్నారు.



వేళకు భోజనం..

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారు. మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా వివిధ రకాల మెనులతో ప్రతిరోజు విటమిన్లలతో కూడిన భోజనం, ఆకుకూరలు, వారానికి మూడుసార్లు కోడిగుడ్లు, రాగి జావా అందిస్తున్నారు.

సాంస్కృతిక క్రీడా రంగాల్లో..

పాఠశాలలో ఆహ్లాదమైన వాతావరణంలో విద్యార్థులకు చక్కని క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారు. ఎక్కడ క్రీడాపోటీలు జరిగిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ విద్యార్థుల కంటే మెరుగైన ప్రదర్శనలు కనబరుస్తున్నారు. అథ్లెటిక్స్ పోటీల నుంచి సాంస్కృతి వరకు వీరు రాణిస్తున్నారు. పాఠశాలల విద్యార్థులు జాతీయస్థాయి పోటీల్లోను సత్తా చాటుతున్నారు. రాష్ట్రస్థాయి వినియోగదారుల పోరం అంశంపై పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయి బహుమతులు పొందారు. జిల్లా స్థాయిలో బాలికల రక్షణ, చైల్డ్ ప్రొటెక్షన్ అంశంపై జిల్లా స్థాయిలో విద్యార్థులు బహుమతులు సాధించారు.



ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం
కళాశాల ప్రిన్సిపాల్ ఏపీ లలిత

కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తాం. ప్రతి విద్యార్థిపై ప్రత్యేకశ్రద్ధ తీసుకొని సబ్జెక్టుల వారీగా వారికి తరిఫీదు ఇచ్చి వారిలోని సజనాత్మకను వెలుగు తీసేందుకు పాఠశాలలో ఉపాధ్యాయుల బందం అంకితభావంతో పనిచేస్తుంది. అలాగే ఈసారి పదవ తరగతి ఫలితాలు 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు వారికి అవసరమైన శిక్షణ ఇస్తున్నాం

అభివృద్ధి బాటలో నగరపాలక సంస్థ

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అత్యంత నివాసయోగ్యమైన చిత్తూరు నగరం రెండు లక్షలకు పైగా జనాభా కలిగి ఉందని, 14 పంచాయతీల విలీనంతో 50 డివిజన్లు ఏర్పాటు చేశామని చిత్తూరు నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్ తెలిపారు. ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూలో నగరపాలక సంస్థ అభివద్ధి గురించి తెలియజేశారు. నగరపాలక పరిధిలో ప్రతిరోజు ఇంటింటి చెత్తసేకరణ ద్వారా పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. గ్రీనరీని పెంచేలా మున్సిపల్ పార్కులను అభివద్ధి చేస్తున్నాం. తాగునీటి సమస్య తలెత్తకుండా నగరపాలక సంస్థ అన్నిరకాల చర్యలు చేపడుతుంది. ఇందులో భాగంగా ఏప్రాంతంలోనైనా తాగునీటి సమస్య ఉందని తెలిస్తే వెంటనే మున్సిపల్ ట్యాంకర్లు పంపడం జరుగుతుంది. గత నాలుగు సంవత్సరాలుగా చిత్తూరుకి ఎలాంటి తాగునీటి సమస్య తలెత్తలేదు. వర్షాలు సమద్ధిగా కురవడం వల్ల ఎన్టీఆర్ జలాశయం నీటిని చిత్తూరు వాసుల కోసం సరఫరా చేయడం జరుగుతోంది. ఎప్పటికప్పుడు స్టాండింగ్ కమిటీ, కౌన్సిల్ సర్వసభ్య సమావేశాలు చేపడుతున్న అభివద్ధి కార్యక్రమాలపై ఆమోదం తీసుకోవడం జరుగుతోందని తెలిపారు.

ప్రజాశక్తి: పారిశుద్ధ్య మెరుగు కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

అసిస్టెంట్ కమిషనర్: పారిశుద్ధ్య మెరుగు కోసం ఇంటింటి చెత్తసేకరణ విజయవంతంగా అమలు చేయడం జరుగుతుంది. ప్రతిరోజు పారిశుధ్య కార్మికులు తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తరలించడం ద్వారా వీధులపై ఎక్కడా చెత్త కనిపించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. అలాగే మురుగు కాలువలను శుభ్రం చేస్తున్నారు.

ప్రజాశక్తి: యూజర్ ఛార్జీల వసూళ్లు ఎలా ఉంది?

అసిస్టెంట్ కమిషనర్: మొదట్లో యూజర్ ఛార్జీల వసూళ్ల వలన కాస్త ఇబ్బందికరంగా ఉన్నా ప్రజల్లో అవగాహన పెరగడంతో యూజర్ ఛార్జీలు బాగా పెరిగాయి. ప్రజల స్వచ్ఛందంగా ముందుకొచ్చి చెల్లిస్తున్నారు. నగరపాలక సంస్థ చేపడుతున్న అభివద్ధి కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలంటే ఇంటి కుళాయి పనులతో పాటు యూజర్ ఛార్జీలు చెల్లించి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రజాశక్తి: పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు?

అసిస్టెంట్ కమిషనర్: నగరపాలక సంస్థలు పర్మినెంట్, కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు 400 మందికి పైగా పనిచేస్తున్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల చట్టం ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు కల్పించాల్సిన సౌకర్యాలని కల్పించడం జరుగుతోంది. మెడికల్ క్యాంపులు, యూనిఫామ్, చెప్పులు, సబ్బులు వంటివి ఇవ్వడం జరుగుతుంది.

ప్రజాశక్తి: కారుణ్య నియామకాలు చేపడుతున్నారా?

అసిస్టెంట్ కమిషనర్: విధినిర్వహణలో చనిపోయిన కార్మికులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగావకాశం కల్పించడం జరుగుతుంది. నగరపాలక సంస్థలో కారుణ్య నియామకాలు చేపట్టి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. అలాగే పొరుగుసేవలు చేస్తున్న కార్మికుల సంక్షేమం దష్టిలో ఉంచుకొని జీతాలు సకాలంలో చెల్లించడం వంటివి చేపడుతున్నాం.

ప్రజాశక్తి: సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చెపుతున్నారు?

అసిస్టెంట్ కమిషనర్: సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం స్టాండింగ్ కమిటీ ఆమోదం తీసుకోవడం జరిగింది. ఈమేరకు టెండర్లు పూర్తి చేసాం, అలాగే విలీన 14 పంచాయతీలో తాగునీటి బోర్లు మోటర్లు నీటిసరఫరా కోసం స్టాండింగ్ కమిటీ ఆమోదం మేరకు టెండర్లు ఖరారు చేయడం జరిగింది.

ప్రజాశక్తి: మున్సిపల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

అసిస్టెంట్ కమిషనర్: మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు ఎలాంటి సమస్యలున్నా నేరుగా కమిషనర్ దష్టికి తీసుకురావచ్చు. అలాగే ప్రతి శుక్రవారం నిర్వహించే ఉద్యోగుల ప్రత్యేక స్పందన కార్యక్రమంలో వారి సమస్యలను నగర కమిషనర్ దష్టికి తీసుకురావచ్చు. నగరపాలక సంస్థలో ఉద్యోగులు, కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేయడంతో దాదాపు ఎలాంటి సమస్యలు లేవు.




- గోవర్ధన్, అసిస్టెంట్ కమిషనర్, చిత్తూరు నగరపాలక సంస్థ

'జిజెఎం' ట్రస్ట్ ద్వారా రూ.50వేలు విరాళం



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక లక్ష్మినగర్ కాలనీలోని గురజాల జగన్‌మోహన్ ఛారిటబుల్ ఫౌండేషన్ కార్యాలయంలో ఆదివారం గుడిపాల మండలం బసవాపల్లి పంచాయతీ కట్టకిందపల్లె గ్రామ హరిజనవాడకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త నాగేష్ కొడుకు ఉన్నత చదువులు కోసం ఫౌండేషన్ తరపున సంస్థ ఛైర్మన్ గురజాల జగన్ మోహన్, సినీనటులు సప్తగిరి ప్రసాద్ చేతుల మీదుగా రూ.50వేలు నగదును విరాళంగా అందజేశారు. సినీనటులు సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ నిజజీవితంలో పేద ప్రజలకు నిస్వార్థ సహాయాన్ని అందివ్వటంలో గురజాల జగన్ మోహన్ ఉదార స్వభావం కలిగిన వ్యక్తి అని, అటువంటి వ్యక్తి ప్రజాసేవలోకి రావాల్సిన సమయం ఆసన్నమైందని అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో బసవాపల్లి గ్రామ యువనేత రాజేష్ పాల్గొన్నారు.

గంగమ్మ గుడికి రూ.1,00,116లు విరాళం



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని ఎం.కొత్తూరు గ్రామంలో వెలసిన నడివీధి గంగమ్మ ఆలయ నిర్మాణానికి గడ్డూరు గ్రామానికి చెందిన విజయమ్మ రూ.1,00,116లను విరాళం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలో ప్రత్యేకపూజలు చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామస్తులు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెంకట చలపతి, ఎం.రాజగోపాల్, వై.నాగరాజు, ఎం.గోపాలప్ప, బి.శ్రీనివాసులు, ఎంపిటిసి వై.వినాయకం, శంకరప్ప, తదితరలు పాల్గొన్నారు.

పంచాయతీ నిధులు మళ్లించడం న్యాయమా?

టిడిపి మండల అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: పంచాయతీ నిధులు మళ్లించడం న్యాయమా అని పూతలపట్టు టిడిపి మండల అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతనెల 31వ తేదీన మండలంలో సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ కోక ప్రకాష్ నాయుడు బిక్షాటన చేయడం వైసిపి నాయకులకు సిగ్గుచేటుగా కనబడుతున్నదని చెప్పడం బాధాకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అందే 14, 15 ఆర్థిక సంఘం నిధులు రూ.8660 కోట్లు రాష్ట్రంలోని గ్రామపంచాయతీల ఖాతాలో జమ చేయకుండా.. సర్పంచులకు తెలియకుండా వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాక గ్రామపంచాయతీ డబ్బులను దొంగిలించడం తప్పు కాదా అన్నారు.. అది మీకు మీ నాయకులకు సిగ్గుగా అనిపిస్తే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర గ్రామపంచాయతీలలో పంపిణీ చేసిన నిధులను తిరిగి గ్రామపంచాయతీ ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మురళి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్రర నాయుడు, మాజీ సర్పంచ్ కోదండ యాదవ్, కమల్‌నాథ్‌రెడ్డి, ఉపసర్పంచ్ లోకనాథంనాయుడు, జాకీర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నేడు తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు

సిపిఎం సమరభేరిని జయప్రదం చేయాలని పిలుపు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

అధిక ధరలు తగ్గించాలని, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సిపిఎం సమరభేరి కార్యక్రమాన్ని ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభించింది. ఈ ఆందోళనలో భాగంగా ఈనెల 4వ తేదీన మండల కేంద్రాలలో జరిగే ధర్నాలలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, తమ నిరసనను తెలియజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వలన రోజురోజుకీ నిత్యావసర వస్తువుల ధరలు అదుపు లేకుండా ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. రూ.450లు ఉన్న గ్యాస్ నేడు రూ.1200లకు పెరిగిందని, కూరగాయలు, పప్పులు, నూనెలు 50 శాతం వరకు ధరలు పెరిగాయాన్నారు. ధరలను అదుపు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం బడా వ్యాపారుల కొమ్ముకాస్తున్నదని అన్నారు. 2014 నుండి నిరుద్యోగులను మోసగిస్తూనే ఉందని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల పేరుతో మోదీ, జాబ్ క్యాలెండర్ పేరుతో జగన్ ప్రభుత్వాలు యువతకు తీవ్ర అన్యాయం చేశారు. కేంద్రంతో కుమ్మక్కై రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై లేనిపోని భారాలు వేసింది. దళితులకు గిరిజనులకు 200 యూనిట్ల వరకు ఇచ్చే ఉచిత విద్యుత్‌కు ఎగనామం పెడుతున్నదన్నారు. ప్రజలపై ప్రభుత్వాలు మోపుతున్న భారాలపై జిల్లాలో గత నెల 30 నుండి సెప్టెంబర్ 1 వరకు ప్రజల వద్ద నుండి సంతకాల సేకరణ, సచివాలయాల్లో వినతులు, అర్జీలు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలను వీటిపై కదలించేందుకు కషి జరిగిందన్నారు. ప్రజలు అన్నిచోట్లా కదిలి సచివాలయాల వద్ద జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేసే సందర్భంలో పెరుగుతున్న ధరలపై ప్రజలలో తీవ్ర ఆగ్రహం కనపడింది. నిరసనగా ప్రజలు కదిలి పలుచోట్ల విద్యుత్ బిల్లులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం చిత్తూరు జిల్లా కమిటీ పిలుపునిస్తున్నదని అన్నారు.

ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

సేవాతత్పరులు డాక్టర్ కె.కనకాచారి



ప్రజాశక్తి- యాదమరి: సేవాతత్పరులు డాక్టర్ కే.కనకాచారి ఉపాధ్యాయవత్తిలో అంకితభావంతో పనిచేస్తూ ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయిలో చూడాలని ఉద్దేశంతో ఎప్పుడు పరితపిస్తూ విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు తనవంతు కషి చేశారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. విద్యార్థులు చిన్నప్పటి నుండి కషి, పట్టుదల, అంకితభావం, సేవాగుణం, క్రమశిక్షణ వంటివన్నీ అలవర్చుకోవాలి. తద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు దోహదపడతాయి. ప్రతి విద్యార్థి చిన్న వయసు నుంచే క్రమశిక్షణ అలవర్చుకునే విధంగా ఇంట్లో తల్లిదండ్రులు పాఠశాలలో ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తూ వారు ఉన్నత లక్ష్యాలకు చేరుకునేందుకు తమ వంతు బాటలు వేస్తూ ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దాలి. మండలంలో గత 32 సంవత్సరాలుగా ఉపాధ్యాయవృత్తిలో కే.కనకాచారి ఉన్నారు. మొదటి 7సంవత్సరాలు (1991-98) చిత్తూరు మహర్షి విద్యామందిర్ పనిచేశారు. 1998 డీఎస్సీలో ఎస్‌జిటి గా ఎన్నికై, 2009 హైస్కూల్ గణితోపాధ్యాడు పదోన్నతి పొందారు. ప్రస్తుతం కాశిరాళ కే.గొల్లపల్లి హైస్కూల్ ప్లస్‌లో పనిచేస్తున్నారు. మండలంలోని అటవీ ప్రాంతమైన డికె.చెరువులో గణిత ఉపాధ్యాయులుగా నాలుగు సంవత్సారాలలో 4బ్యాచ్‌ల 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని, ఆదివారాలలో కూడా గ్రామానికి వెళ్లి విద్యార్థుల బాగోగులు తెలుసుకోవడంతో పాటు వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి గణితంపై పట్టు సాధించే విధంగా తయారు చేసేవారు.



దళవాయిపల్లె పాఠశాలలో పిల్లలకు విద్యాసామగ్రి ఉన్నాయా లేదా అని తెలుసుకుని లేనివారికి సొంత డబ్బుతో తీసి ఇచ్చేవారు. ప్రతి సంవత్సరాలు ముస్లీం మైనారిటి పిల్లలకు స్కాలర్‌షిప్‌లకి తప్పక అప్లే చేయించివారు. దళవాయిపల్లె పాఠశాల హెచ్‌ఎంగా పాఠశాలను నెంబర్ వన్‌గా తీర్చదిద్దాడు. మండలంలో జరిగి ప్రతి కార్యక్రమంలోని దళవాయిపల్లె విద్యార్థులే ఉండేవారు. సైన్స్ ఇన్స్పైర్ కోసం 5 సార్లు జిల్లా, రాష్ట్ర స్థాయి గైడ్ టీచర్‌గా రెండుసార్లు వ్యవహరించారు. ఇక సంఘ నాయకుడికి మండలస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగారు. అంతేకాకుండా జులై నెలలో కె.గొల్లపల్లె నీటిబోరు కోసం రూ.10వేలును విరాళంగా అందజేశారు. జ్యోతిష్యశాస్త్రంలో బెంగళూరులోని భారత్ వర్చివర్ యూనివర్శిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందారు. ఆయన కుటుంబంలోని తమ్ముళ్లు, అక్కచెల్లెలు, ఆయన భార్యతో కలిసి మొత్తం ఎనిమిది మంది ఉపాధ్యాయవృత్తిలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పితున్నారు. ఈయన అందించిన సేవలకుగాను పలుమార్లు ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డులను అందుకున్నారు.

కూలీ అనుమానాస్పద మృతి...

ప్రమాదవశాత్తు మృతా లేదా హత్య...
దర్యాప్తు చేస్తున్న పోలీసులు
న్యాయం చేయాలంటున్న కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి- యాదమరి: మండలంలోని 12 కమ్మపల్లి గ్రామపంచాయతీ పెదకంటపల్లి గ్రామసమీపంలో సంపత్(45) అనే కూలీ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఇది ప్రమాదవశాత్తు జరిగిందా లేదా హత్య అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివారలు ఇలా ఉన్నాయి. చిత్తూరు రూరల్ మండలం తుమ్మిందపాళ్యం హరిజనవాడ గ్రామానికి చెందిన కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న సంపత్(45) శనివారం పని నిమిత్తం మండలంలోని పెదకంటపల్లి గ్రామానికి వెళ్లాడు. జేసీబీ పని చేస్తూ ఉండగా రాతిబండలు మట్టి దిబ్బలు మీదపడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెంది ఉండవచ్చు అని, మృతదేహాన్ని జేసీబీతో గొయ్యి తీసి ఆనవాలు లేకుండా పుడ్చివేశారా అన్న దిశగా దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా సంపత్ ఇంటికి రాకపోవడంతో భార్య క్రిస్త ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన చిత్తూరు వెస్ట్ సీఐ రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీసి శవపంచనామా నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ప్రధానవైద్యశాలకు తరలించారు. అనంతరం ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకుని, జేసీబీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కాగా మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబంలో పెద్దదిక్కు హఠాన్మరణంతో కుటుంబంతో పాటు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మతదేహం వద్ద కుటుంబ సభ్యులు రోదించడంతో స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు. ఘటనాస్థలానికి సీఐతో పాటు యాదమరి ఎస్ఐ సుమన్, తవణంపల్లి ఎస్ఐ సుధాకర్ రెడ్డి, పోలీసు సిబ్బంది వచ్చారు.



రాళ్ల కింద ఉన్న మృతదేహాన్ని వెలికితీస్తున్న జెసిబి

వైసిపి నుంచి టిడిపిలోకి భారీగా చేరికలు



ప్రజాశక్తి- నగరి: తెలుగుదేశం ప్రభుత్వ అధికారంలోకి వస్తేనే నగరి నియోజకవర్గం అభివద్ధి చెందుతుందని, యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని నగరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్చార్జ్ గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. ఆదివారం నగరి నియోజవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నగరి మున్సిపాలిటీకి కీలపట్టు దళితవాడకి చెందిన సంపత్ ఆధ్వర్యంలో సుమారు 100మంది వైసీపీ నుండి తెలుగుదేశంలో చేరారు. వీరికి నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ గాలి భానుప్రకాష్ పార్టీ కండువాతో సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బద్రి, దీన, నరేష్, పాతిపన్, గజ, కార్తిక్, విమల, లక్ష్మి, హేమ, సంధ్య, వేలు, సెల్వం, నితీష్, యతీష్, మని గండం, దినకర్‌బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష



ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలంటూ ఆదివారం కార్వేటినగరం గాండ్లమిట్ట కూడలి వద్ద జిడి నెల్లూరు ఇన్‌ఛార్జి పొన్న యుగంధర్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జనసైనికులు మాట్లాడుతూ నగిరి ఎమ్మెల్యేగా రోజా పుత్తూరు, వడమల పేట మండలాలను తిరుపతి జిల్లాలో కలిపారని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పులిచెర్ల, రొంపిచర్ల మండలాలను తిరుపతి జిల్లాలో కలిపినట్లు ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. డిప్యూటీసీఎం నారాయణస్వామి కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాలను తిరుపతి జిల్లాల్లో కలిపి ప్రజలకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. జనసైనికులు శోభన్ బాబు, రాఘవేంద్ర, రూప, వెంకటేష్, భానుచంద్ర రెడ్డి, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమికి ముమ్మర ఏర్పాట్లు

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు సమీపం కృష్ణమ్మరెడ్డిపల్లి వద్ద ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి రోజున వేడుకలు నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం ఆలయం వద్ద యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లపై చర్చించి సమిష్టి నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ముడా చైర్మన్ వెంకట్‌రెడ్డి యాదవ్ మాట్లాడుతూ కష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని యాదవులందరూ కలిసి సమిష్టి కషితో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంపై చర్చించి సమిష్టిగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ వేడుకలలో పుంగనూరు పట్టణం నుండే కాకుండా మండలంలోని గ్రామీణ ప్రాంతంలో ఉన్న యాదవులందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పట్టణంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించాలన్నారు.





ఏర్పేడులో రహదారి పనులు పునరుద్ధరణ

ఏర్పేడు : ఏర్పేడు -వెంకటగిరి రహదారిలో ఆదివారం మధ్యాహ్నం వైస్ ఎంపీపీ జమ్మల శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ ముని యాదవ్ వాహనాలను నియంత్రించి రోడ్డు పనులు పునరుద్ధరించారు. వాహనదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా పనులు నిర్వహించారు.



ఉచిత వైద్యపరీక్షలు

గూడూరు టౌన్ : పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాలులో లయన్స్‌క్లబ్ ఆఫ్ గూడూరు వైజెపి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధులైన బిపి, సుగర్‌లపై అవగాహన కల్పించారు. 42 మందికి పరీక్షలు చేసి, రోగస్థితిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ స్వామి, సెక్రటరీ గోపీనాథ్‌రెడ్డి, సభ్యులు గురునాధం, ఆర్‌వి రావు, మురళినాయుడు పాల్గొన్నారు.



8న బహిరంగసభను జయప్రదం చేయండి : సిపిఐ

బిఎన్ కండ్రిగ : సెప్టెంబర్ 8న తిరుపతి నగరంలో జరిగే బహిరంగసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి పిలుపునిచ్చారు. బిఎన్ కండ్రిగ బస్టాండ్ సెప్టెంబర్‌లో వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. తిరుపతి ఎస్వీ హైస్కూల్ గ్రౌండ్ నుంచి భారీ ప్రదర్శన ఉంటుందని, నెహ్రూ మున్సిపల్ హైస్కూల్‌గ్రౌండ్‌లో సభ ఉంటుందని తెలిపారు. నాయకులు చిన్నిరాజు, కత్తిరవి, కత్తి ధర్మయ్య పాల్గొన్నారు.



గంగమ్మను దర్శించుకున్న భూమన్

తిరుపతి టౌన్ : టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ఆదివారం ఉదయం తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. గంగమ్మ ఆలయ చైర్మన్ కట్టా గోపీ యాదవ్, ఈవో మునికష్ణ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. అర్చకులు అమ్మవారి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. అంతకు మునుపు ఆలయ ఆధునీకరణ పనుల గురించి ఆలయ అధికారులతో భూమన కరుణాకర రెడ్డి చర్చించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శిరీష పాల్గొన్నారు.



ఉచిత రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

సూళ్లూరుపేట పట్టణంలోని రోటరీ హాల్ నందు సుంకర ప్రతిమ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ చారిటబుల్ ట్రస్ట్, రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎందరో రక్త దాతలు పాల్గొని 40 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా సుంకర ప్రతిమ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణం పోయడమే కాకుండా, దానం చేసిన వారికి కొత్త రక్తం వస్తుందని, కొలెస్టాల్ మోతాదు తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు దశరథ రెడ్డి, తన్నీరు శేషగిరిరావు, సాయిరాం పాల్గొన్నారు.

వెంకట వినీత్‌కు డాక్టరేట్ ప్రదానం



క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగ్ పరిశోధక విద్యార్థి పి. వెంకట వినీత్‌కు డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేసినట్లు పరీక్షలు నియంత్రణ అధికారి దామ్లా నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. డాక్టర్ కె.ధర్మారెడ్డి పర్యవేక్షణలో " ఎక్సురిమెంటల్ ఇన్వెస్టిగేషన్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ ఏఎల్2 ఒ3/ సియుఓ నానో ప్రాక్టికల్స్ డిస్పర్సేడ్ ఫేస్ చేంజ్ మెటీరియల్స్ యూస్డ్ ఫర్ థర్మల్ ఎనర్జీ స్టోరేజ్ " అనే అంశంపై పరిశోధనా గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వెల్లడించారు.

'బాబు ష్యూరిటీ...భవిష్యత్ గ్యారంటీ' శిక్షణ

వెంకటగిరి రూరల్ : క్లస్టర్ ఇంచార్జ్ గంగోటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి అధ్యక్షతన వెంకటగిరి మండలంలో 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ' ట్రైనింగ్ జరిగింది. టిడిపి యంత్రాంగానికి క్షేత్రస్థాయిలో ఎలా మినీ మ్యానిఫెస్టోను తీసుకెళ్లాలో వివరించారు.

కొండపై 'కొత్త దుకాణాలకు' ఎర

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

శేషాచలం అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణతో పాటుగా అడవినే నమ్ముకుని జీవిస్తున్న వారిని గుర్తించి, వారికి జీవనోపాదులు కల్పించి పర్యవేక్షిస్తోంది అటవీశాఖ. తిరుమల పుణ్యక్షేత్రంలో తరతరాలుగా అడవినే నమ్ముకొని షికారీలు బతుకులీడుస్తున్నారు. శ్రీవారి భక్తులపై ఆధారపడి పాపవినాశనం ప్రాంతంలో టీటీడి, అటవీశాఖ ఉత్తర్వులతో చిన్నపాటి దుకాణాలు ఏర్పాటు చేసుకుని దశాబ్దాల తరబడి వ్యాపారాలు చేసుకుంటున్నారు. గతంలో టీటీడి పరిధిలో ఉన్న పాపవినాశనం ప్రాంతం క్రమేపి అటవీశాఖ ఆదీనంలోకి వెళ్ళింది. అయితే తాజాగా 37 కొత్త దుకాణాలకు అనుమతులొచ్చాయని చెప్పడంతో పాత దుకాణదారుల గుండెలు గుభేల్‌మన్నాయి. అసలే చిరుతలు, ఎలుగుబంట్లు సంచారంతో భక్తుల సందడి తక్కువగా ఉందని, వ్యాపారాలు తగ్గాయని, ఈ నేపథ్యంలో కొత్త దుకాణాలకు అనుమతులు ఇస్తే తమ బతుకు జీవనం ఎలా

లక్షల్లో వసూళ్ల పర్వం
అదేం లేదంటున్న అటవీశాఖ
పాపవినాశనం షికారీలు లబోదిబో



అని వారు అటవీ అధికారులతో మొర పెట్టుకుంటున్నారు.

కొత్త దుకాణాల అనుమతికి లక్షల్లో వసూళ్లు..?

పాపవినాశనం ప్రాంతంలో కొత్త దుకాణాల ఏర్పాటుకు 37 మంది అనుమతులు తెచ్చుకున్నట్లు తెలుస్తోంది. దుకాణం ఏర్పాటుకు లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు విశ్వసనీయ సమాచారం. అటవీ శాఖ ఉన్నతాధికారులే స్వయంగా ఈ కథంతా నడిపించినట్లు తెలుస్తోంది. అయితే కొత్త షాపులు తెచ్చి తమ కడుపు కొట్టొద్దని ఇటీవల తిరుపతి అటవీ కార్యాలయానికి చేరుకుని ప్రస్తుత దుకాణ నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు.

కొత్త దుకాణాల ఏర్పాటు బోగస్సే : సతీష్‌రెడ్డి, డిఎఫ్ఒ

రాజకీయ ఒత్తిళ్లతో తిరుమలలోని అటవీశాఖ పరిధిలో కొత్త దుకాణాల ఏర్పాటుపై జిల్లా అటవీశాఖ అధికారి సతీష్ రెడ్డి స్పందించారు. తిరుమల పాపవినాశనంలో కొత్త దుకాణాలు ఏర్పాటు చేసుకోనిస్తాం అంటూ అటవీశాఖలో ఉద్యోగి ఒకరు మూడున్నర లక్షల రూపాయలకు డీల్ కుదుర్చుకొని, అడ్వాన్సుగా లక్ష రూపాయలు వసూళ్లు చేస్తున్నారని తెలిసిందని 'ప్రజాశక్తి' సతీష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా అదంతా బోగస్సేనని తేల్చిచెప్పారు.



2కే రన్ లో డాక్టర్ బషీర్స్ తపస్య విద్యార్థులు

ప్రజాశక్తి - రేణిగుంట

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని డాక్టర్ బషీర్ తపస్య పాఠశాల కరస్పాండెంట్ విక్రమ్ శాలీ ఉద్ఘాటించారు. ఆదివారం పట్టణంలోని డాక్టర్ బషీర్స్ తపస్య స్కూల్ యాజమాన్యం నిర్వహించిన 2కే రన్ ను ఎస్టేట్ నందుగల స్కూప్స్ ఐస్క్రీం పార్లర్ నుండి పోలీస్ లైన్ స్ట్రీట్ తపస్య స్కూల్ వరకు విజయవంతంగా నిర్వహించారు. తపస్య పాఠశాల కరస్పాండెంట్ విక్రమ్ శాలీ మాట్లాడుతూ వివిధ పాఠశాల లోని విద్యార్థులు అందురూ ఉత్సాహంగా 2కే రన్ లో పాల్గొన్నారని ఆనందం వ్యక్తం చేశారు. చరవాణి తో ఆడుకునే ఆటలు కంటే భౌతిక వ్యాయామం యొక్క ప్రాధాన్యతను తెలుసుకున్నారని పేర్కొన్నారు. 2కే రన్ లో విజేతలగా నిలిచిన వారికి తపస్య పాఠశాల నుంచి గోపాల్ జ్యులరీ,ఓంప్రకాష్ ప్రోత్సహక బహుమతులను అందజేశారు. విద్యార్థులు క్రీడలు, వ్యాయామం ప్రతి రోజూ అలవర్చుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా భద్రతకు సహకరించిన పోలీసులకు విద్యార్థుల తల్లిదండ్రులకు డైరెక్టర్ అనూష ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

రాచపాలెం విద్యార్థికి ఐఐటి సీటు

ప్రజాశక్తి - ఓజిలి

ఓజిలి మండలంలోని రాచపాలెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బందిల గణేష్ కుమారుడు సుధీర్ కుమార్ ఇటీవల జరిగిన 2003 జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో ఎస్సీ క్యాటగిరి నందు 522 ర్యాంక్ సాధించగా జమ్మూ ఐఐటి యూనివర్సిటీలో ఈసీఈ బ్రాంచ్ వచ్చింది. అదేవిధంగా మధ్యప్రదేశ్ భూపాల్ ఐఐటి యూనివర్సిటీలో ఐ ఏ ఈ బ్రాంచ్ అవకాశం వచ్చింది. విద్యార్థి సుధీర్ కుమార్ సీబీఎస్సీ ఫస్ట్ క్లాస్ నుండి టెన్త్ వరకు చిల్లకూరు లిటిల్ ఏంజెల్ చదివాడు. ఇంటర్మీడియట్ నరసింహకొండ నారాయణ ఐఐటి కాలేజీలో పూర్తి చేసి ఐఐటి ర్యాంక్ సాధించినందుకు నారాయణ విద్యాసంస్థ విద్యార్థి సుధీర్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేసింది.

స్విమ్స్‌లో అసిస్టెంట్ రీసెర్చ్ ఆఫీసర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

స్విమ్స్ యూనివర్శిటీ వైరాలజి విభాగంలో అసిస్టెంట్ రీసెర్చ్ ఆఫీసర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ వర్శిటీ రిజిస్ట్రారు డాక్టరు అపర్ణ ఆర్.బిట్ల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులకు ఈ నెల 15న చివరితేది. 23న జాబిత ప్రకటన, 30వ తేదిన ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆశక్తిగల అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు స్విమ్స్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.



ఆధ్యాత్మికత మంచి మార్గంలో నడిపిస్తుంది : మోహిత్‌రెడ్డి

చిన్నగొట్టిగల్లు: మనిషిని మంచిమార్గంలో నడిపించేది ఆధ్యాత్మిక ఒకటేనని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. ఆదివారం చట్టేవారిపాళెం గ్రామం నల్లప్పరెడ్డిగారిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి సీతా రాముల సమేత లక్ష్మణ, ఆంజనేయ స్వామి పంచలోహ విగ్రహాలు తన సొంతనిదులతో తయారు చేయించి అందజేసారు. ఈ సంధర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పల్లెలో రామాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెంపునకు దోహదం చేస్తుందన్నారు. సంస్కతి, సాంప్రదాయాలకు పల్లెలు పట్టుకొమ్మలుగా నిలుస్తున్నాయని తెలిపారు. నల్లపరెడ్డిగారిపల్లె ప్రజలు కలిసికట్టుగా నూతనంగా రామాలయం నిర్మించుకోవడం పట్ల అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ స్వరూపమహేంద్రరెడ్డి, మనోహర్, భాను ప్రకాష్ రెడ్డి, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

యస్వీయూలో "ఉద్యోగాలకు గండం "వార్త అవాస్తవం :రిజిస్ట్రార్

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రేషనలైజేషన్ వల్ల విభాగాల విలీనం , తద్వారా పోస్టులకు గండం ఏర్పడిందని పత్రికలో వచ్చిన వార్త అసత్య ప్రాపగాండ అని ఆధారాలతో రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ వివరించారు. విశ్వవిద్యాలయాల్లో రేషనలైజేషన్ ప్రక్రియ 2016-17లో ప్రారంభమై, గత ప్రభుత్వం జి వో నెం :30 ద్వారా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పోస్టులన్నీ రేషనలైజేషన్ ద్వారా తగ్గించి 151 పోస్టులకు మాత్రమే పరిమితం చేసి 2017, జూన్ 30న నోటిఫికేషన్ ఇచ్చిన విషయం పత్రికలు గుర్తించాలని అన్నారు. అవి కూడా కోర్టుల్లో చిక్కుకుని భర్తీ చేయకుండా గత ప్రభుత్వం చేసిందని అన్నారు. యస్వీయూ నుండి గతంలో ప్రభుత్వం 151 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా ,ఇప్పుడు 250 పోస్టులకు పైగా నోటిఫికేషన్ ఇవ్వడం సంతోషించదగిన విషయమని అన్నారు.

తుమ్మలగుంటలో శ్రీకల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు

క్యాంపస్ : ఈనెల 19 నుంచి తుమ్మలగుంటలో ప్రారంభం కానున్న శ్రీకల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆలయం వద్ద ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గతంలో కంటే భిన్నంగా రకరకాల అర్చిలతో పాటు బ్రహ్మోత్సవ కళ ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలన్నారు.

అజ్ఞానమనే చీకటిని తొలగించే వాడే గురువు : విసి

ప్రజాశక్తి - క్యాంపస్

అజ్ఞానం అనే చీకటిని తొలగించేవాడే గురువు అని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి. భారతి పేర్కొన్నారు. ఆదివారం విద్యా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని సావేరి సెమినార్ హాల్లో ఉత్తమ ఉపాధ్యాయుల అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశంలోని గురువుకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని, ఇక్కడ ఉన్నటువంటి ప్రాధాన్యత మరెక్కడా లేదన్నారు. నిజమైన ఉపాధ్యాయుడు విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటూ ప్రేరణ కలిగిస్తాడన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజిని మాట్లాడుతూ అవార్డులు మన బాధ్యతను పెంచుతాయని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో ఉత్తమ అధ్యాపకులుగా ఎంపికైన వారిని సత్కరించారు. విద్యా పరిరక్షణ సంస్థ వ్యవస్థాపకులు వేడియం భాస్కర్, సమన్వయ కర్త నరసింహులు, తమటం రామచంద్రారెడ్డి గంగవరం శ్రీదేవి, శ్రీరాములు, సాకం నాగరాజు, మన్యం నర్సింహులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో పలువురికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని దాదాపుగా 5 మంది ఆచార్యులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు 2023 సంవత్సరానికి లభించాయి. ఇందులో హోం సైన్స్ విభాగానికి చెందిన ఆచార్య కోలా మంజుల, వాణిజ్య శాస్త్ర విభాగానికి చెందిన ఆశ్చర్య పీవీ నర్సయ్య, రసాయన శాస్త్ర భాగానికి చెందిన ఆచార్య వి. పద్మావతి, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఆచార్య ఎం. దామోదర్ రెడ్డి, సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన డాక్టర్ బి శరత్ బాబు లకు ఉత్తమ అధ్యాపక అవార్డులు లభించాయి. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఫార్మసీ విభాగానికి చెందిన ఆచార్య జి రజిత, సెరికల్చర్ విభాగానికి చెందిన మాజీ వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య డిఎం మమత, సంగీత, నత్య కళాశాల అధ్యాపకురాలు ఆర్ ఎన్ ఎస్ శైలేశ్వరీలు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయా విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, రిజిస్ట్రార్ లు ఉత్తమ అధ్యాపకులలకు శుభాకాంక్షలు తెలిపారు.



బోర్లకు మరమ్మతులు చేయిస్తున్న సర్పంచ్‌నగేషం

ప్రజాశక్తి -రేణిగుంట

రేణిగుంట గ్రామపంచాయతీ పరిధిలో మంచినీటి కొరత లేకుండా చేయడమే లక్ష్యమని రేణిగుంట గ్రామపంచాయతీ సర్పంచ్ నగేషం స్పష్టం చేశారు. ఆదివారం గ్రామపంచాయతీ పరిధిలో మరమ్మతులకు గురైన మోటార్లను శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి వైసీపీ మండల ఇన్చార్జ్ బియ్యపు పవిత్ర రెడ్డి ఆదేశానుసారం మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నగేషం మాట్లాడుతూ మంచినీటి కోసం ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను స్వీకరించి అయ్యప్ప ప్రాంతాల్లో మంచి నీటి కొరత లేకుండా చేసామన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో మంచినీటి ఇబ్బందులు లేకుండా మోటార్లకు మరమ్మతులు చేయించి బోర్లను పునరుద్ధరించామన్నారు. రేణిగుంట గ్రామపంచాయతీ పరిధిలో ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్మన్నారు. పంచాయతీలో మంచినీరు పారిశుద్ధానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. పారిశుద్ధ్యం పంచాయతీకి సంబంధించిన సమస్యలు ఏమున్నా తమ దష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తామన్నారు. రేణిగుంట గ్రామపంచాయతీని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా సేవలందిస్తామని సర్పంచ్ నగేశం స్పష్టం చేశారు.



మాతమ్మ దేవాలయానికి మహాకుంభాభిషేకం

ప్రజాశక్తి - సత్యవేడు

మండలంలోని దాసుకుప్పంలో కన్నుల పండువగా మాతమ్మ దేవాలయ మమాకుంభాభిషేక మహోత్సవం ఆదివారం జరిగింది. ఆలయ నిర్వాహకులు టి.కుప్పయ్య ఆధ్వర్యంలో గణపతి పూజతో కుంభాభిషేక వేడుకలు ప్రారంబమయ్యాయి. రుత్వికులు మణికంఠన్ ఆధ్వర్యంలో క్రతువులు నిర్వహించారు. సురుటుపల్లి ఆలయ ఛైర్మన్ ఎవిఎం బాలాజీరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ సుందర్ రామిరెడ్డి, ఎంపిటిసి బాలయ్య, లోకయ్యరెడ్డి, మాజీ సర్పంచి మాతయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ దేవాలయ నిర్మాణానికి 75 లక్షలు వెచ్చించారు. ఇందులో నిర్వాహకులు టి.కుప్పయ్య 20 లక్షలు వెచ్చించి, మిగిలిన సొమ్ము విరాళాల ద్వారా నిర్మించారు.



ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- వరదయ్యపాలెం

సంతవేలురు గ్రామలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల అధ్యక్షుడు చిరంజీవి యాదవ్, ఉపాధ్యక్షులు తులసిరామ్ శేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ, జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో జనసేన కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి బహుమతులు అందించారు. కేక్ కట్ చేసి, పేదలకు అన్నదానం చేశారు. ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినుత కోట విచ్చేశారు.



అన్న చెరువు పోరంబోకు భూమిలో కబ్జారాయుళ్లు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

మంగళం పరిధిలోని కొత్త మంగళం పంచాయతీ మిట్టగాంధీపురం అన్న చెరువుకు సంబందించిన పోరంబోరు స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారంటూ ఆదివారం సమీప చెన్నాయిగుంట గ్రామస్థులు అడ్డుకొన్నారు. మిట్టగాంధీపురానికి చెందిన కొందరు అదే గ్రామానికి చెందిన కార్తిక్‌తో కలిసి రెవిన్యూ లొసుగులతో చెరువు పోరంబోకు భూమిని ఆక్రమించుకోవడానికి సిసి రోడ్లు వేశారని ఆరోపించారు. అసలు జనావాసాలు లేని చోట, అదీ చెరువు కట్టపై సిసి రోడ్డు వేయడం ఏంటని, దీనిపై అధికారుల వివరణ తీసుకొని జిల్లా ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. చెరువు పోరంబోకు భూమి ఇలా దౌర్జన్యంగా ఆక్రమించుకుంటే చెన్నాయిగుంటకు రావలసిన నీరు రాక తీవ్ర ఇబ్బందులు పడతామని వాపోయారు.

పాతవీరాపురంలో ఉచిత వైద్య శిబిరం



ఏర్పేడు : వందలాది వైద్య శాస్త్రవేత్తలు అభివద్ధి చేసిన వైద్యాన్ని పేదల ముంగిట 108, 104 ఆరోగ్యశ్రీ లాంటి వినూత్నమైన కార్యక్రమాల్ని తీసుకొచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డిది అయితే, దీనిని వేలాది జబ్బులకు అందిస్తున్న ఘనత మాత్రం జననేత జగనన్నకు చెందుతుందని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గురువారెడ్డి, ఎక్స్ ఎంపిటిసి మునిరత్నారెడ్డి, దామోదర్ రెడ్డి, మునిరత్నం రెడ్డి పాల్గొన్నారు.